నమస్తే తెలంగాణ CLASSIFIED

**WANTED**

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**WANTED**

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

**DISTRIBUTORS WANTED**

★ Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.
NT-320905-All

**PLOT FOR SALE**



★ హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

**BUSINESS OFFER**



★ మా ఫ్రాంచైసీ ద్వారా ఇంట్లో ఉంటూ Onlineలో మా Products Sales చేస్తూ రోజుకు 1500 to 2000 వరకు సంపాదించుకోండి. Investment: 35,000/-. 8885714703.
NT-320361-All


**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




# 10 నియోజకవర్గాలు..
# 208 నామినేషన్లు

■ 79 మంది ఇండిపెండెంట్లు ■ 15న ఉపసంహరణ పూర్తయ్యాక అభ్యర్థులపై స్పష్టత




నామినేషన్ దాఖలు చేస్తున్న చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్

మంచిర్యాల, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ ప్రతిని ధి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 10 అసెంబ్లీ ని యోజకవర్గాల్లో పోటీకి 208 మంది నామినేషన్లు దా ఖలు చేశారు. రికార్డు స్థాయిలో 208 మంది అభ్యర్థులు 330 సెట్ల నామినేషన్ సెట్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కార్యాలయాల్లో అందజేశారు. అత్యధికంగా చెన్నూర్ నియోజకవర్గంలో 30 మంది నామినేషన్లు వేశా రు. బెల్లంపల్లి 25, ఆదిలాబాద్ 24, ముథోల్‌లో 23, మంచిర్యాల, కాగజ్‌నగర్ నియోజకవర్గాల్లో 21 చొప్పునన నామినేషన్లు పడ్డాయి. అతి తక్కువగా బోథ్‌లో 14, ఆసిఫాబాద్‌లో 15 మంది నామినేషన్ వేశారు. బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ, కాంగ్రెస్‌తో పాటు పలు జాతీయ, ప్రాంతీయ పార్టీల నుంచి బీ-ఫార్మ్ తీసుకొని నామినేషన్లు వేశారు. దాదాపు 79 మంది ఇండిపెండెంట్లుగా వేయగా, చెన్నూర్‌లో 12, ముథోల్‌లో 11, బెల్లంపల్లి, ఆదిలాబాద్‌లో 10 మంది చొప్పున, మంచిర్యాల, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో ఏడుగురు చొప్పున, నిర్మల్‌లో ఐదుగురు, భోథ్‌లో ముగ్గురు చొప్పున స్వతంత్ర్య అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. ఈ నెల 13వ తేదీన పరిశీలన, 15వ తేదీన ఉపసంహరణ అనంతరం ఎంత మంది పోటీలో ఉంటారనే విషయంపై స్పష్టత రానున్నది.



నామినేషన్ దాఖలు చేస్తున్న మంచిర్యాల అభ్యర్థి దివాకర్‌రావు

| నియోజకవర్గం | అభ్యర్థులు | నామినేషన్ సెట్లు | ఇండిపెండెంట్లు |
|---|---|---|---|
| కాగజ్‌నగర్ | 21 | 31 | 7 |
| ఆసిఫాబాద్ | 15 | 18 | 7 |
| మంచిర్యాల | 21 | 24 | 7 |
| బెల్లంపల్లి | 25 | 46 | 10 |
| చెన్నూర్ | 30 | 53 | 12 |
| ఆదిలాబాద్ | 24 | 31 | 10 |
| బోథ్ | 14 | 27 | 3 |
| ఖానాపూర్ | 17 | 28 | 7 |
| ముథోల్ | 23 | 38 | 11 |
| నిర్మల్ | 18 | 34 | 5 |
| మొత్తం | 20 | 330 | 79 |



మంచిర్యాల మార్కెట్ లో సందడి



పటాకులు కొనుగోలు చేస్తున్న మంచిర్యాల వాసులు

# నేడే దీపావళి

■ ఇంటింటా దివ్యకాంతులు ■ ఆకట్టుకున్న 'ప్రమిదలు'



ఆసిఫాబాద్ మార్కెట్ లో సందడి

మంచిర్యాల ఏసీసీ, నవంబర్ 11: జిల్లా వ్యాప్తంగా ఆదివారం దీపావళి పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. శనిత్రయోదశి సందర్భం గా మంచిర్యాల పట్టణంలోని మార్కెట్లో ప్ర మిదలను, లక్ష్మీ పూజ సామగ్రిని శనివారం కొనుగోలు చేశారు. అదే విధంగా బాణసంచా దుకాణాల వద్ద సందడి వాతావరణం కనిపించింది. ఈ ఏడాది పండుగ రెండు రోజులు రావడంతో ఆదివారం దీపావళి, సోమవారం లక్ష్మీ పూజలు జరుపుకొని, కే దారీశ్వర స్వామి వ్రతాలు నోముకోనున్నా రు.

**ఆకట్టుకున్న 'ప్రమిదలు'..**

దీపావళి పండుగలో మట్టి ప్రమిదలకు ప్ర త్యేక స్థానం ఉంది. ఈ పండుగకు ఇంటిని దీపాలతో అలంకరించడం ఆనవాయితీ.

**నోము ప్రత్యేకం..**

పట్టణంలోని గుజరాతీలు ఈ పండుగను కాలచౌదష్‌గా నిర్వహిస్తారు. తెలంగాణలో కేదారీశ్వరి స్వామి వ్రతాన్ని జరుపుకుంటా రు. ఈ నోమును ఎంపికపు నోము, రాశినో ము అని రెండు రకాలుగా నిర్వహిస్తారు. సంప్రదాయం ప్రకారం కొత్త అల్లుళ్లకు బ ట్టలు, కట్నకానుకలు పెడుతారు. పిండి వంటలు, అప్పాలను ప్రత్యేకంగా చేసుకొని దీ పావళి పండుగను జరుపుకుంటారు.

**పటాకుల దుకాణాల్లో సందడి**

లక్షెట్టిపేట, నవంబర్ 11: దీపావళి పండగ వచ్చిందంటే చాలు ముందుగా పిల్లలకు, పె ద్దలకు గుర్తుకొచ్చేవి పటాకులు. పట్టణ కేం ద్రంలో సుమారు 4దుకాణాలను ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వ్యాపారు లు ఏర్పాటు చేసుకున్నారు. .

ఆసిఫాబాద్, నవంబర్11: జిల్లా కేంద్రం లో శనివారం దీపావళి పండుగ సందడి నె లకొంది. వారసంత కావడంతో వివిధ గ్రా మాల నుంచి ప్రజలు పండుగ సామగ్రి కొ నుగోలు చేసేందుకు రావడంతో మార్కెట్ కిటకిటలాడింది. దీపాలను కొనుగోలు చేశా రు. పూలకు భలే గిరాకీ పెరిగింది. కిరాణ షాపులు కూడా కిటకిటలాడాయి.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్లు

బాసర, నవంబర్ 11 : బాసర సరస్వతీ అమ్మవారిని శనివారం రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్లు గౌతమ్ సింగ్ ఐఏఎస్, సుబ్రచక్రవర్తి ఐఏఎస్, పాటిల్ చిన్మయి ప్రభాకర్ ఐఏఎస్, రితురాజ్ రవి ఐపీఎల్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారిని అధికారులు ఆలయ మర్యాదాలతో స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన వైదిక బృందం ఆధ్వర్యంలో అమ్మవారి తీర్థప్రసాదాలు ఆశీర్వచనాలు అందజేశారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్లు

## గ్రామాల్లో అటవీ అధికారుల తనిఖీలు

■ నమస్తే తెలంగాణ కథనానికి స్పందన ■ 'దర్జాగా వన్యప్రాణుల వేట' పై ఆరా
■ పలు ఇండ్లలో సోదాలు ■ వేటగాళ్లలో వణుకు

భీమారం, నవంబర్ 11: 'దర్జాగా వన్య ప్రాణుల వేట' అనే శీర్షిక నమస్తే తెలంగాణ శనివారం ప్రచురించిన కథనానికి అటవీశాఖ అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఎఫ్ఎస్‌వో రాజు , బీట్ అధికారి పీ అశోక్, బేస్ క్యాంప్ సిబ్బంది. అనుమానితుల ఇండ్లలో సోదాలు చేశారు. గతంలో వన్యప్రాణుల వేటలో పట్టుబడిన వారే టార్గెట్‌గా ఈ తనిఖీలు నిర్వహించారు. పాలంపల్లి, అంకుశాపూర్‌లో తనిఖీలు కొనసాగాయి.



తనిఖీలు చేస్తున్న పోలీసులు